సంపుటి : 13
సంచిక : 12
మార్చి : 2014

# రచన
ఇంటింటిపత్రిక

256

పేజీలు : 100
వెల :
` 25/-


ముఖచిత్రం : ఊగూగు ఉయ్యాలా.... నా చిట్టితండ్రీ.... :: చిత్రకారుడు : చంద్ర


చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*



సంపాదకీయం..... 5

ప్రత్యేక రచన
ఊటుకూరి విజ్ఞానేశ్వర కుమార్ 59


## కథలు


మారుతున్న కుటుంబ సంబంధాల కథల పోటీలో...
బహుమతి పొందిన కథ...
అమ్మ ఒడిలో...
- పోడూరి శ్రీనివాసరావు 30
ఎఫైర్ - ఎ.జి. కృష్ణమూర్తి 44
కథాపీఠం కథ ...
పతాక వందనం
- డా॥ జొన్నలగడ్డ మార్కండేయులు 53
కథాపీఠం కథ ...
మృత్యంతర మేలు
- ఆదూరి హైమవతి 62
కథాపీఠం కథ ...
బేతాళుడి గీతోపదేశం
- కె.వి.యస్.యోగానంద్ 70
కథాపీఠం కథ ...
మధురం
- పి.యస్.నారాయణ 79


## సీరియల్ రచనలు


చిలకా ఎగిపో....!
- వసుంధర 12
సరిగంగ స్నానాలు
- భాగవతుల రామారావు 91
అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 96


## శీర్షికలు


పజిలింగ్ పజిల్ - 256
నిర్వహణ : 'విరించి' 8
కిరణ్‌ప్రభ కవిత - కరుణాకర్ రేఖాచిత్రం 11
అమృతవర్షిణి - డా॥ కె.వి.రమణ 29
సాహితీ వైద్యం - వసుంధర 37


## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

వచ్చే సంచికలో....
'సరిగంగ స్నానాలు' రచయిత
కీ॥ శే॥ భాగవతుల రామారావుగారి చిట్టచివరి కథ : జాతక బలం


The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

సలహాదార్లు
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



'రచన' కార్యాలయం
చిరునామా
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500
✪ ✪ ✪
సంపాదకుడు
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి
అసోసియేట్ ఎడిటర్
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

రచనాభిమానలైన చందాదారులు గత సంచికలోని మా ప్రకటనకు అనుకున్న విధంగానే స్పందించి, చాలామంది, తమ తమ చందా కాలపరిమితిని పొడిగించుకున్నారు – బకాయిలతో సహా! ఇంకా చాలామంది స్పందించాల్సి ఉంది. వారు కూడా త్వరలోనే సముచిత నిర్ణయం తీసుకుని సహకరించగలరనే ఆశా భావంతో ఉన్నాము.

✪ ✪ ✪

**కీ॥శే॥** భాగవతుల రామారావుగారు కోరుకున్నట్లుగా వారి నవల *'సరిగంగ స్నానాలు'* గత మహాశివరాత్రి నెలలో ప్రారంభం కావడం యాదృచ్ఛికమయితే, వారు కోరకుండానే ఆ నవల ఈ మహాశివరాత్రి నెలలో ముగియడం కాకతాళీయం! వారి చిట్టచివరి కథ *'జాతక బలం'* (చాలా కాలంగా మా దగ్గిర ఉండిపోయిన దానిని) వచ్చే సంచికలో ప్రచురిస్తున్నాము.

✪ ✪ ✪

చివరాఖరికి 1969 నుంచీ రగులుతున్న మంట మీద నీళ్లు కుమ్మరించబడ్డాయి. రాజకీయ చదరంగంలో సామాన్యులు పావులుగా మారిపోయేరు – అప్పుడూ ఇప్పుడూ! చివరికి లబ్ధి పొందేది నాయకులేనన్నది నిస్సందేహం! ఆనాడు ఉజ్వలంగా ఎగసిపడుతున్న మంటను స్వయంగా చల్లార్చి అమ్ముడుపోయేరు నాటి నాయక వరేణ్యులు. మరిప్పుడు జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే చల్లారిన మంటల వేడి తగ్గీతగ్గకముందే నేటి నాయకవరేణ్యులు చరిత్రను పునరావృతం చేస్తారా అనేది బేతాళ ప్రశ్నగా ఉంది. చూదాం! కప్పల తక్కెడ లాంటి ఈ రాజకీయాలను చూస్తూ సణుక్కోవడం తప్పితే సామాన్యుడు మరేం చేయగలడు? ఇది నిరాశా వాదం మాత్రం కాదు. ఉన్నమాట!

ఈ ప్రక్రియలో భాగంగా కొత్త రాజధాని కోసం అవసరమైతే(?) అడవులను సమూలంగా నాశనం చేస్తామనే రాజ్యాంగబద్ధమైన




వాగ్దానం కూడా చేయబడింది. 'వృక్షాలను రక్షించండి మహాప్రభో!' అని ఒకవైపు అంటూనే... – మరి ఈ ప్రకటనలోని ఔచిత్యం ఏమిటన్నది మరో బేతాళ ప్రశ్న!

హైదరాబాదు నగర ఆధునీకరణలో ఎంత వృక్ష సంపద కనుమరుగైందో అందరికీ తెలిసిందే! మరో హైదరాబాదు నిర్మాణంలో ఈ పరిస్థితి పునరావృతం కాకూడదనే కోరుకుందాం!

శాయి **256**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 2. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 3. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 4. | **కలకాలం నిలిచేది** | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 5. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 6. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 7. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 8. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 9. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 10. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 11. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 12. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 14. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 16. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 17. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | **ఔనా...!** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 20. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 21. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 22. | **ఐసిసియు** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు** | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 24. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 25. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 26. | **అందేవ్ కథలు** | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 28. | **మా కుటుంబం** *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | **కోతి రాతలు** *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 30. | **కథావాహిని - 2010** | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 31. | **అగ్నిమాల** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | రు. 60-00 | రు. 50-00 |
| 32. | **మృత్యులోయ** *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 33. | **ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్** *(నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 34. | **తెలుగు కవుల అపరాధాలు** | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 35. | **ఒకే ఒక్క మిథునం** *(1/4 డెమిసైజు)(10 కాపీలు)* | శ్రీరమణ | . . . | రు. 600-00 | రు. 500-00 |
| 36. | **కపాల దుర్గం** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | **కథావాహినీ - 2012** | 22 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 38. | **కుజుడి కోసం** *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 39. | **అగ్రహారం కథలు** | వేదుల సుభద్ర | . . . | రు. 200-00 | రు. 180-00 |
| 40. | **మన ప్రాచీన చరిత్ర - ఒక కొత్త చూపు** | కవన శర్మ | . . . | రు. 70-00 | రు. 60-00 |
| 41. | **హంతకత్రయం** *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 42. | **రామకాండం** *(1/4 డెమి సైజు)* | కవన శర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 43. | **అజ్ఞాత శత్రువు** *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 44. | **తోడు** *(మూడు నవలలు)* | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 45. | **కథావాహిని - 2013** | 23 మంది రచయితలు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 46. | **శత్రుదేవోభవ** | వసుంధర | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 47. | **బీనాదేవీయం** | బీనాదేవి | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 47. | **డిటెక్టివ్ వెంకన్న కథలు** | వసుంధర | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 47. | **డిటెక్టివ్ వెంకన్న పరిశోధనలు** | వసుంధం | . . . | రు. 200-00 | రు. 180-00 |

**A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI**

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం *రూ.17/-* అదనంగా జతచేసి ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/ డిమాండ్ డ్రాఫ్టు ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of '**VAHINI BOOKS**' payable at 'HYDERABAD'

## రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

## "మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???"

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే 'రచన' సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును 'రచన' భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**'రచన'ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'రచనను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట 'రచన' అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలుపు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

- **Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి.

జనవరి, 2014 సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!

విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి 'మోపెడు'తో సరిపెట్టుకోదు - 'విమాన' మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ 'ఐడి'లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.

ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...

– సంపాదకుడు

# కిరణ్ ప్రభ చిటారు కొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి) సౌజన్యంతో

రేఖాచిత్రం



## అప్పుడప్పుడు

**అ**లవోకగా అగుపించిన
ఏదో దృశ్యం
సమాధిలోంచి జ్ఞాపకాల్ని తవ్వుతుంది,
హఠాత్తుగా ఆవరించిన
ఏదో ఆలోచన
ఆ నాటి అగాధాల్లోకి మనసుని విసిరేస్తుంది,
కాలకన్య కదిలించిన
ఏదో అనుభూతి
అంతరాంతరాల్ని అల్లకల్లోలం చేస్తుంది,
కాపాడుకుంటే జీవితమో రతనాల గని!
అదుపు తప్పితే అదే వరద గోదావరి!!

(జూన్ *1984*)




## సీరియల్ నవల

*(గత సంచిక తరువాయి)*

"మీకంటే పెద్దవాణ్ణి. అనుభవజ్ఞుణ్ణి. అడగడంలో తప్పు లేదు. తెలిస్తే చెబుతాను" అన్నాడు కిషోర్.

"నాకు ప్రేమంటే తెలియదు. తెలుసుకోవాలని లేదు. అలాంటప్పుడు మీ గురించి ఎందుకాలోచించాలి? మిమ్మల్ని మళ్లీ ఎందుకు కలుసుకోవాలి?" అంది చిలక.

కిషోర్ ఆశ్చర్యంగా ఆమెనే చూసాడు. 'అందమైన ఆడపిల్లలో ఇంత తెలివా' అనుకున్నాడు. సరైన జవాబివ్వక పోతే – తామిక కలుసుకోలేమని అర్థమై, "స్నేహితులుగా కలుసుకోవచ్చుగా!" అన్నాడు.

"ఓకే – వుయార్ ఫ్రెండ్స్. నేను నిన్ను కిర్ అంటాను. నువ్వు నన్ను చిక్ అనొచ్చు" అందామె.

'గుడ్ డెవలప్‌మెంట్. అప్పుడే ఏకవచన ప్రయోగం' అనుకున్నాడు కిషోర్ మనసులో.

ఆమె తనపట్ల ఆకర్షితురాలైనట్లే తోచి సంతోషం కలిగిం దతడికి – "ఓకే చిక్, నా గురించి ఆలోచించినప్పుడు నీకేమనిపించిందో చెప్పు" అన్నాడు.

చిలక సాలోచనగా, "పెళ్లి గురించి నీ ఆశయం చెప్పావ్. అవి ఎగ్జాక్ట్లీ నేనాశించినవి. మన ఆశయాలు అంత చక్కగా కలవడం నాకాశ్చర్యమనిపించింది" అంది.

"అది ప్రేమకి తొలిమెట్టు" అన్నాడు కిషోర్ ఉత్సాహంగా.

"నాన్న సంజాయిషీలిచ్చినప్పుడు అమ్మ కట్టుకథలు చెప్పొద్దంటుంది. మా పక్కింటి బామ్మగారు జంతికల్ని చూసి నప్పుడల్లా – కట్టుడుపళ్ళు సహకరించవని నిట్టూరు స్తుంది. ప్రేమకి కట్టుడు మెట్లెంతవరకూ సహకరిస్తాయా అని ఆలోచి స్తున్నాను కిర్" అంది చిలక.

"కట్టుడు మెట్లేమిటి? నీ ఉద్దేశ్యం నాకర్థం కాలేదు?"

"నా ఆశయం రహస్యమేం కాదు. అమ్మా, నాన్నా దాన్ని బంధుమిత్రవర్గంలో విపరీతంగా ప్రచారం చేసారు. నన్నిం ప్రెస్ చేయాలనుకున్నవారికి అది తెలుసుకోవడం కష్టం కాదు" ఆగింది చిలక.

"పోనీ అలాగే అనుకో – ఇప్పుడు మాటివ్వనా?" అన్నాడు కిషోర్.

చిలక నవ్వి, "పెళ్లికిముందు వాగ్దానాలు – పెళ్లితోనే పోతాయని మధ్యతరగతి సామెత" అంది.

"బట్ అయాం నాట్ మిడిల్ క్లాస్. అయామే బిజినెస్ మాన్" అన్నాడు కిషోర్ దర్పంగా.

చిలక ముఖంలో అసహనం – "బిజినెస్ మానంటే – బిర్లావా, టాటావా, అంబానీవా? వాళ్లనడిగితే నువ్వూ మిడిల్ క్లాసనే అంటారు!" అంది కాస్త కటువుగా.

ఆమె గొంతులో కఠినత్వాన్ని పసిగట్టిన కిషోర్ కాస్త తగ్గాలనుకున్నాడు, "అమ్మో – నేను టాక్ – నువ్వు ఎటాక్!

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



డా॥ కె.వి.రమణ

# మనకున్న విలువైన సంపద సమయమే!

**ఒ**క సంవత్సరం విలువ ఫెయిలయిన విద్యార్థికి తెలుస్తుంది. ఒక నెల విలువ గుమస్తా ఉద్యోగం చేసే సామాన్యుడికి తెలుస్తుంది. ఒక వారం విలువ ఒక వారపత్రిక ఎడిటర్‌కు బాగా తెలుస్తుంది. ఒక రోజు విలువ రోజువారీ కూలీ నడిగితే తెలుస్తుంది. ఒక గంట విలువ పరీక్ష రాసే విద్యార్థికి తెలుస్తుంది. ఒక నిమిషం విలువ అప్పుడే ఫ్లైట్ మిస్సయిన ప్రయాణీకుడికి తెలుస్తుంది. ఒక సెకను విలువ ఒలంపిక్ గేమ్స్‌లో పాల్గొన్న అథ్లెట్ నడిగితే తెలుస్తుంది.

దేవుడు మన కిచ్చిన సంపదల్లో కెల్లా ఎంతో విలువైంది సమయమే! ఈ విలువైన సమయ సంపదను ఎలా ఉపయోగిస్తున్నామన్నదే మన ముందున్న పెద్ద టాస్క్. సెల్ ఫోన్లలో సొల్లు కబుర్లకు, బాతాఖానీలకు, షికార్లకు, సినిమా, టీవీలు చూడ్డానికి, కాసినోవాలకు, రేసు కోర్సులకు, పబ్బులకు, క్లబ్బులకు, పార్టీలకు, రాజకీయ పార్టీల సమావేశాలకు, ఇంటర్నెట్ ఛాటింగ్‌లకూ, చాడీలు చెప్పడానికీ, ఇతరుల గురించి దుష్ప్రచారం చేయడానికీ... ఇలాంటివెన్నింటికో మనలో చాలామంది ఎంత సమయాన్ని వెచ్చిస్తున్నారో అంచనా వేయడం కష్టం. సమయమొక ప్రవాహం లాంటిది. గతించిన సమయం వెనక్కు రాదు. సమయాన్ని వృథా చేస్తే మన జీవితాల్నే వృథా చేసుకొన్నవాళ్లమవుతాం. బట్టలు చిరిగిపోతే కుట్టించుకోవచ్చు. బంగారు నగలు విరిగిపోతే అతికించుకోవచ్చు. రత్నాలో, వజ్రాలో చేజారిపోతే తగిన ప్రయత్నంతో కొంతకాలం తర్వాతనైనా తిరిగి వాటిని సంపాదించుకోవచ్చు. కానీ గడిచిన సమయాన్ని వెనక్కు తీసికొని రావడం అసాధ్యం. అసంభవం! అందుకే సమయం విలువను గుర్తించి ప్రణాళికాబద్ధంగా సమయాన్ని సద్వినియోగపరచుకోవడంలోనే మనిషి గొప్పతనమెంతటిదో తెలుస్తుంది. మనం కోల్పోయిన నిమిషాలు, గంటలు, రోజుల గురించిగాక మనకున్న సమయంలో ఎంత గొప్పగా ఆలోచించగల్గుతున్నాం; మనకున్న ఆలోచనల్లో ఎంత మేరకు ఆచరణసాధ్యం చేసుకోగల్గుతున్నామని వివేచించేవారే ముందుకు సాగుతారు. అనంతమైన కాలప్రవాహంలో ఒక్క క్షణం ఒక లెక్కలోకి రాకపోవచ్చు; మనం లెక్కచేయక పోవచ్చు; కానీ ఆ 'ఒక్క క్షణం'లో తీసుకొన్న నిర్ణయం మాత్రం జీవితాల్నే మార్చేయవచ్చు.

*'నందత్యుదిత ఆదిత్యే నందత్యస్తమితే రవౌ। ఆత్మనో నావ బుధ్యంతే మనుష్యా జీవిత క్షయమ్॥'*

సూర్యోదయమయిందని కొందరు, సూర్యాస్తమయమయిందని మరికొందరు ఆనందిస్తూంటారు. కాని సూర్యోదయ సూర్యాస్తమయాల మధ్య తాము సాధించాల్సిన వాటిని సాధించలేక పోతున్నామనీ, తమ జీవితకాలం తరిగిపోతున్నదని మాత్రం లోకులు గుర్తించడం లేదని రామాయణంలోని అయోధ్య కాండలో శ్రీరామచంద్రుడు భరతునికి కర్తవ్యోపదేశం చేసే సందర్భంలో పలికిన శ్లోకం – సమయం విలువను ప్రబోధించే అమృత రసగుళిక.

నిర్వర్తించాల్సిన శ్రేయస్కరమయిన పనుల్ని వెంటనే చేయాలి. అలా చేయకపోతే సమయం ఎవరి కోసమూ ఆగదు. సమయం మించిపోతే చేయాల్సిన పనులు పూర్తికాకముందే మృత్యువు కబళించకుండా వుండదు.

*'కల్ కా కామ్ ఆజ్ కరో; ఆజ్ కా కామ్ అబ్'* అని కబీరు దాసు పల్కిన పలుకుల్లోని సారమిదే!

కాబట్టి సమయం విలువను గ్రహించి సత్వర కార్యనిర్వహణాశక్తిని అలవర్చుకోవాలి. నిలిచినా, నడిచినా, కూర్చొన్నా, పడుకున్నా, సుదూర ప్రాంతాలకు ప్రయాణించినా అన్ని వేళలా నరుడు తనకు తెలీకుండానే మృత్యువుతో కలిసే వుంటున్నాడు. అందుకే మృత్యువాత పడకముందే చేయాల్సిన ధర్మాచరణ చేయాలి.

*'కావ్యశాస్త్రవినోదేన కాలో గచ్ఛతి ధీమతామ్'* అన్న సూక్తి ప్రకారం ధీమంతులు తమ విలువైన జీవిత సమయాన్ని కావ్య శాస్త్రాధ్యయనాదు లకై ఉపయోగిస్తారు. కావున సమయపాలన పాటిస్తూ, సదసద్వివేచనతో, మనకున్న విలువైన సంపద సమయమే అని గుర్తించి, సర్వజనహితమైన జీవితాన్ని అనుభవించడం అవసరం. ❖

ప్రత్యేక రచన



# దేశీ సూషీ (అనబడు) ఆవకాయ జిజ్ఞాస

**ముం**దస్తుగా ఒక చిన్న డొంక తిరుగుడు. ఒక రోజు ఒకరడిగారు – 'కమామీషు అన్న పదం ఎలా పుట్టిందీ ఏంవిటీ మీకు తెలుసా?' అని.

అది తెలియలేదుగానీ 'మాయాబజార్' సినిమాలో పింగళి వారనిపించినట్లు, 'ఎవరూ పుట్టించకపోతే కొత్త మాటలెలా పుట్తాయని' సూషీకి లయ కలిసేటట్టుగా కమామూషీ అని పదం నేను పుట్టించుకున్నాను.

ఇక అసలు విషయానికొద్దాం.

అల్లుడికి బుద్ధి రావాలని మా అత్తగారు తిరగని తీర్థం లేదూ, మొక్కని వేల్పూ లేదూ. అంటే ఏమీ లేదులేండి, అల్లుడికి బుద్ధొస్తేనేగదా కూతురు కాపరం బావుండేది! ఇలా ఎన్ని నోములు నోచినా ఫలితం దక్కినట్లులేదుగానీ అన్ని కొండలూ ఎక్కి దిగేటప్పటికి ఆవిడకి వీపు మాత్రం వికటించింది. దానికి చికిత్స సంపూర్ణ శయనం. అది వైద్యుల మాట. వైద్యో నారాయణో హరిః! కానీ ఎందుకైనామంచిదని అదేంవిటయ్యా వరంవీయకుండా ఇది ప్రసాదించావని నేరుగా నారాయణుణ్ణడిగితే, నేనే అస్తమానూ పడుకునుంటానూ నీకేంవిటైందంటాడాయన పన్నగశయనుడూ, శేషశాయీ మరి! ఆవిడ మంచంవెక్కారని ఆ శలవా, ఈ శలవా కలుపుకుని కొన్నాళ్ళావిడకి సహాయంగా వెళ్ళింది మా ఆవిడ. అంటే ఆవిడకి మాతృసేవా యోగం, భవదీయుడికి స్వయంపాక యోగం అనమాట.

Make lemonade when 'wife' throws a lemon at you అన్నట్లు, సరే ఇన్నాళ్ళు వెళ్ళిపోతోందిగదా ఈ సమయంలో వంట నేర్చుకుని కాలాన్ని సద్వినియోగం చేద్దామని ప్రణాళిక వేసుకున్నాను. వేసుకుని, 'రాకెట్లు, జెట్లు' ఎగిరే ఈ కాలంలో చందూరి మాలతీ దేవిగారి పాత చింతకాయ వంటలు కాకుండా కొత్త కొత్త విద్యలు నేర్చుకోవాలనన్న సంకల్పం కూడా చేసేసుకున్నాను. అంతేకాక ఆలస్యాదమృతం విషం అని చెప్పుకుని ఏర్పోర్ట్ నుంచి తిరిగొస్తూనే బార్న్సుండ్ నోబుల్‌కి వెళ్ళి కిలో కిలో బరువున్న ఓ ఫ్ఫుది వంటల పుస్తకాలు పట్టుకొచ్చాను – ఆత్రంవనండీ ఆబనండీ. పుస్తకాలు బ్రహ్మాండంగా ఉన్నాయ్ వంట చేయనక్కర లేదు – ఆ రంగురంగుల బొమ్మల పేజీలు చింపేసుకుని తినేస్తే చాలుననిపించాయి ప్రతి ఒక్కటీనూ. దేనితో మొదలు పెడదాంవా నా కార్యక్రమం అని వాటిని మెల్లిగా తిరగేయ సాగాను.

మొదటిది 'వెజిటేరియన్ థాయ్ కుకింగ్'. 'రాంకథా' గొప్పగా చెప్పుకునే వీళ్ళ వంట మనకి కొంచం దగ్గరగా ఉంటుందని. తీరా చూస్తే 'పడ్ థాయ్ గిడ్ థాయ్' అని పేర్లే తప్ప 'ఏమున్నది గర్వకారణం' అనిపించింది. ప్రతి దాన్లోనూ వేరుశనగ పొడి వేసేస్తే సరి! దొండకాయైనా బీరకాయైనా కూర కొంచం తమాషాగా ఉండాలంటే మా ఆవిడ దాన్లో శనగపొడి వేస్తుంది దింపే ముందు. దాని బదులే వేరుశనగ పొడి వేసేస్తే 'దొండకాయ్' బదులు 'దొండ థాయ్' అని పోజు కొట్టేయచ్చు.

సరే మరొకటి 'ఎక్జాటిక్ వేగన్ కుకింగ్'. ప్రతీదీ ఉడకబెట్టు మాడబెట్టూనని తప్పిస్తే తాలింపూ లేదూ, తలకాయా లేదూ – ఇదేమీ రుచీ పచీ ఉండే వ్యవహారంలా లేదనిపించింది.

సరే మరొకటి తీశాను, 'సింపుల్ సూషీ' అట.

మా అమ్మాయి 'సూషీ సూషీ' అని ఓం... పాటలు పాడేస్తుంటుంది, ఏమిటో దీని తడాఖా చూద్దామనిపించింది. తీరా చూస్తే అన్నం ముద్దలేనా అనిపించింది. కాదు దీన్లో కవిహృదయం ఏదో ఉండి తీర్తుందీ అని పుస్తకం ముందున్న ఉపోద్ఘాతం చదవడం మొదలు పెట్టాను. సూషీకి వేల సంవత్సరాల చరిత్ర ఉందటా – ఆ శాస్త్రం ఒక సముద్రమటా – దాని నర్థం చేసుకోటానికి ఒక జన్మ చాలదటా – ఏమిటేమిటో చాలా పొడుగున రాశారు. అసలు ఉత్త అన్నం

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

ఊటుకూరి విజ్ఞానేశ్వర కుమార్

# వచ్చే సంచికలో ప్రారంభం!

# సవనశర్మ

## చెప్పిన

# ఆఫ్రికన్ కథలు


**చందాదారులు కండి!**

**కొంత సొమ్ము ఆదా చెయ్యండి!**

విడి ప్రతి వెల : రు. 30/- :: US $ 7

స్వదేశీ చందా వివరాలు :

24 సంచికలకు :: రు. 700 మాత్రమే!
(రు. 20 ఆదా!)

36 సంచికలకు :: రు. 1050 మాత్రమే!
(రు. 30 ఆదా!)

48 సంచికలకు :: రు. 1400 మాత్రమే!
(రు. 40 ఆదా!)

60 సంచికలకు :: రు. 1750 మాత్రమే!
(రు. 50 ఆదా!)

100 సంచికలకు :: రు. 2800 మాత్రమే!
(రు. 200 ఆదా!)

జీవిత చందా : రు. 7000 మాత్రమే!

విదేశీ చందా వివరాలు :

సర్‌ఫేస్ మెయిల్ ద్వారా

12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 400

ఎయిర్ మెయిల్ ద్వారా

12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

**చందా కూపను**

(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :..........................................................................

పత్రిక పంపవలసిన

పూర్తి చిరునామా :

..........................................................................

..........................................................................

..........................................................................

..........................................................................

Sub. Code No.

Amount ` ..................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ` **50/-** (for amounts upto ` 1000/-) and ` **.65/-** (for amounts above ` 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

256

1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,
హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 27071500

Your e-mail ID : ...............................................................

## ఆకాశవాణిలో నా అనుభవాలు

'కార్యక్రమంలో అంతరాయానికి చింతిస్తున్నాం' అంటూ ఆకాశవాణిలో విని ఉండడం మనందరకీ అనుభవమే!

ఆ వెంటనే ప్రసారమయ్యే విరామ సంగీతం ఎంతో బాగుండేది. అలాంటి చిన్న చిన్న మ్యూజికల్ బిట్స్ అంటే ఎందరికో చాలా చాలా ఇష్టంగా ఉండేది.

అలాంటి అంతరాయమే ఇప్పుడు ఏర్పడింది డి. వెంకట్రామయ్యగారికి 'ఆకాశవాణిలో నా అనుభవాలు' ముగింపు భాగం రాయడంలో! వచ్చే సంచికలో ముగింపు భాగం అందిస్తానని పాఠకులకు చెప్పమన్నారు డి.వి.

– సంపాదకుడు




## పురస్కారం వివరాలు

ప్రత్యేక న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన కథలకు 'కథాపీఠం పురస్కారం' (రు. 1,116/–) అందజేస్తున్నాము. దీంతోపాటుగా చిరు జ్ఞాపిక కూడా కథా రచయితకు పంపడం జరుగుతోంది.

ఈ శీర్షికకు పరిశీలనార్థం కథలను ప్రత్యేకించి పంపవచ్చు. మాకు ప్రచురణార్థం అందిన కథల నుంచి కూడా ఈ పురస్కారానికి కథలను ఎంపిక చేయడం జరుగుతోంది.

ఈ పురస్కారాన్ని ఎవరైనా తమ తరఫునగానీ, తమ వారి తరఫునగానీ అందజేయవచ్చును. అందుకుగాను **రు. 1500/–** పంపవలసి ఉంటుంది.

- సం.

Statement about ownership and other particulars about Rachana Entinti Patrika

**FORM - IV (SEE RULE - 8)**

| | | |
|---|---|---|
| Place of Publication | : | Hyderabad |
| Periodicity of Publication | : | Monthly |
| Printers Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Publisher's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Editor's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Names and Address of Individuals who own the News Papers and Partners or share holders holding more than one percent of the total capital. | : | Y.V.S.R.S. Sai<br>1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |

I, Y.V.S.R.S. Sai, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-

Date : 01-03-2014 Signature of the Publisher.


Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020